## గంజాయి విక్రయిస్తున్న
# ముఠా అరెస్ట్

**మాదకద్రవ్యాల సరఫరా కళాశాలలో**
**డిసిపి సాధన రష్మి పెరుమాళ్, డీసీపీ సాయి చైతన్య**



సికింద్రాబాద్ మేజర్ న్యూస్; అక్రమంగా గంజాయి మాదకద్రవ్యాలు సరఫరా చేసే వారితో పాటు కళాశాలల్లో గంజాయి సేవిస్తున్న 8 మందిని అరెస్టు చేసినట్లు ఉత్తర మండల డి సి పి సాధన రష్మి పెరుమాళ్ తెలిపారు.మాదకద్రవ్యాల నియంత్రణ బ్యూరో కార్ఖానా పోలీసులు సంయుక్తంగా కళాశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకొని గంజాయి సరఫరా చేస్తున్న ముగ్గురు వ్యక్తులతో పాటు ఐదు మంది విద్యార్థులను అదుపులోకి తీసుకున్నారు.గంజాయిలో రకాలైన ఓషన్ గ్రోన్ ,ఎల్ ఎస్ డి వంటి మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నట్లు పోలీసులకు విచారణలో వెల్లడైంది. నిందితుల నుండి గంజాయి, ఓషన్ గ్రోన్,ఎల్ ఎస్ డి లను స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు.మాదకద్రవ్యాలకు కళాశాల విద్యార్థులు బానిసలు కావొద్దని సూచించారు. మాదకద్రవ్యాలు సరఫరా చేసేవారే కాకుండా వినియోగించే వారు కూడా నేరస్తులే అని స్పష్టం చేశారు. కళాశాల యాజమాన్యం విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాల్సిన బాధ్యత కూడా ఉందని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే
# నాణ్యమైన విద్య

**కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్**



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పోరేట్ పాఠశాలకు ధీటుగా పోటీ పడి చదవి మంచి ఫలితాలు సాధించాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ సురభి కాలనీలో చుట్టుపక్కన ప్రాంతలలో నివసిస్తున్న పేద కుటుంబానికి చెందిన విద్యార్థుల భవిష్యత్తు కొరకు ఆనాడు స్టేట్ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్ పర్సన్ సుజాత నాగేందర్ యాదవ్ ల సొంత ఖర్చులతో నిర్మాణం చేపట్టిన ఎంపిపిఎస్ పాఠశాలలోని బుధవారం విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్ లను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అందజేశారు.. అనంతరం పాఠశాలలో విద్యార్థులు చదువుతో పాటుగా మానసిక ఉల్లాసంగా ఉండాలని ఏర్పాటు చేసిన మెటల్ ప్లే గ్రౌండ్ పరికరాలను కార్పొరేటర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిరుపేద మిగతా 2లో

## జిహెచ్ఎంసి కమిషనర్
# ఆకస్మిక తనిఖీ

**నారాయణగూడ మార్కెట్‌ను ఆకస్మికంగా సందర్శించిన ఆమ్రపాలి**




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి నారాయణగూడ కూరగాయల మార్కెట్ ను బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. నారాయణగూడ ఫ్లైఓవర్ ప్రాంతంలో మే ఫీల్ రెస్టారెంట్ కు ఎదురుగా వీధి వ్యాపారుల కోసం జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మార్కెట్ భవనాన్ని ఉదయం అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ వ్యాపారులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణం పూర్తి కాకపోవడం పై జోనల్ కమిషనర్ ను వివరాలు అడిగారు. వ్యాపారులు రోడ్డుపై కూరగాయలను విక్రయిస్తుండడంతో ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతుంద ని అన్నారు. మిగిలిన పనులను త్వరగా పూర్తిచేసి వ్యాపారులను భవనంలోకి మార్చాలని జిహెచ్ఎంసి అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, శానిటరీ అధికారులు, ఇతర సిబ్బంది, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

# ఆదర్శంగా గచ్చిబౌలి డివిజన్

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



కొండాపూర్,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి తండాలో రూ.1 కోటి 50 లక్షలతో నిర్మాణం చేపడుతున్న సీసీ రోడ్డు,వర్షపు నీటి నాలా నిర్మాణ పనులను బుధవారం కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నిర్ణీత సమయంలో సీసీ రోడ్డులు పనులను,వర్షపు నీటి నాలా నిర్మాణ పనులను పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన కాలనీ వాసులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని అన్నారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలో ప్రతి కాలనీ,బస్తీలో ప్రజలకు మెరుగైన మౌలికవసతులు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు.ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. కోట్ల రూపాయల నిధులతో అనేక అభివృద్ధి పనులు పూర్తి చేశామని, రాబోయే రోజుల్లో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామన్నారు. అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి,సీనియర్ నాయకులు,శేఖర్, ప్రభాకర్, మన్నె రమేష్, ప్రసాద్ , ప్రకాశ్ ,ప్రసాద్, శ్రీను ,యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యకరమైన ఉత్పత్తిని అందజేస్తున్న సన్‌ప్యూర్ ఆయిల్




హైదరాబాద్,మేజర్ న్యూస్ : దక్షిణ భారతదేశంలోని అతిపెద్ద ఎడిబుల్ ఆయిల్ బ్రాండ్, సన్‌ప్యూర్ తన తాజా మార్కెటింగ్ ప్రచారాన్ని ప్రారంభించింది, ఇది భారతదేశంలోని ఏకైక భౌతికంగా శుద్ధి చేయబడిన సన్‌ఫ్లవర్ ఆయిల్ అయిన సన్‌ప్యూర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ చుట్టూ కేంద్రీకృతమై ఉంది.'30-ఇయర్స్ ఆఫ్ ప్యూరిటీ అండ్ హెల్త్' పేరుతో ఈ క్యాంపెయిన్ ఒక యువ జంట పంచుకున్న సంతోషకరమైన ఆదివారం ఉదయం యొక్క సారాంశాన్ని సంగ్రహిస్తుంది, వారి రోజువారీ ఆనందంలో ఉత్పత్తి పాత్రను హైలైట్ చేస్తుంది. సాంప్రదాయ మరియు డిజిటల్ మీడియాలో ఏడాది పొడవునా, బహుభాషా ప్రచారం రోజువారీ జీవన నాణ్యతను మెరుగుపరచడానికి విశ్వసనీయ బ్రాండ్ నుండి స్వచ్ఛమైన మరియు ఆరోగ్యకరమైన ఉత్పత్తులను చేర్చడం యొక్క విలువను నొక్కి చెబుతుంది.శ్రీధర్ వైద్యనాథన్, సివోవో మాట్లాడుతూ యంకె ఆగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ఇలా వ్యాఖ్యానించారు, ఈ ప్రచారం రుచి మరియు నాణ్యత యొక్క ఖచ్చితమైన సమ్మేళనాన్ని మాత్రమే కాకుండా, రసాయన రహిత సన్‌ప్యూర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ యొక్క ప్రయోజనాలను కూడా వివరిస్తుంది. వాణిజ్య ప్రకటనలు, డిజిటల్ ఛానెల్లు, మార్కెటింగ్, ప్రింట్ మరియు అవుట్డోర్ మీడియా వంటి విభిన్న ప్లాట్ఫారమ్ల ద్వారా విస్తరించబడుతుంది, ఇది సన్‌ప్యూర్ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్ మరియు యూట్యూబ్ ఛానెల్లో కూడా ప్రముఖంగా ప్రదర్శించబడుతుంది. ఎండ నేపథ్యంలో సెట్ చేయబడిన ఈ వాణిజ్య ప్రకటనలో మాస్టర్‌చెఫ్ ఇండియా సీజన్ 8 విజేత మహ్మద్ ఆషిక్ మరియు టెలివిజన్ మరియు కన్నడ సినీ నటి మేఘా ఎస్ ఉన్నారు. ఈ కథాంశం భర్త తన పాక అభిరుచిలో నిమగ్నమై, రుచికరమైన వంటకాలను వండడంతో విప్పుతుంది. ఇంతలో, అతని భార్య, అతని దృష్టిని కోరుతుంది, అతని పాక అభినందనలు ఆమె రూపాన్ని గురించి ఆమె ప్రశ్నలకు ప్రతిస్పందనగా వివరించింది.

# డైలాగ్ ఇన్ ది డార్క్ టి-హబ్‌ని నిర్వహిస్తున్న ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్



హైదరాబాద్,మేజర్ న్యూస్ : ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ తమ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వంకు చెందిన టి-హబ్ సహకారంతో, 3 జూలై 2024 నుండి 6 జూలై 2024 వరకు టి- హబ్, హైదరాబాద్లో ' డైలాగ్ ఇన్ ది డార్క్' ప్రదర్శనను నిర్వహించనున్నట్లు వెల్లడించింది.జెమిని, ఎడిబుల్స్ ఫ్యాట్స్ ఇండియా సీనియర్ మేనేజ్మెంట్తో పాటు టి-హబ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ) శ్రీ మహంకాళి శ్రీనివాస్ రావు (ఎంఎస్ఆర్) సమక్షంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు వాణిజ్యం (ఐసి) మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి ) శాఖల ప్రత్యేక కార్యదర్శి శ్రీ జయేష్ రంజన్ (ఐఏఎస్) ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేకమైన వైవిధ్యం, సమానత్వం మరియు చేరిక కార్యక్రమం ద్వారా దివ్యాంగుల సామర్థ్యాల గురించి అవగాహన కల్పించడం లక్ష్యంగా పెట్టుకుంది.'డైలాగ్ ఇన్ ది డార్క్' అనేది భారతదేశపు మొట్టమొదటి చీకటి-నేపథ్య సహానుభూతి అనుభవం, ఇందులో పాల్గొనేవారు దృష్టి లోపం ఉన్న వ్యక్తి యొక్క జీవిత నమూనాలోకి అడుగు పెట్టడానికి వీలు కల్పిస్తుంది, దృష్టి లోపం ఉన్న వ్యక్తులు అందించే శక్తివంతమైన చీకటి నేపథ్య అనుభవంలో వారి సామర్థ్యాలను ప్రదర్శిస్తుంది. ఈ రోల్ రివర్సల్ కార్యక్రమం, దివ్యాంగులకు ఆర్థికంగా సాధికారత కల్పించే అవకాశాలు కావాలి కానీ, సానుభూతి కాదు అంటూ సందర్శకుల ఆలోచనా విధానంలో సమూలమైన మార్పును తీసుకువస్తుంది.'డైలాగ్ ఇన్ ది డార్క్' (డిఐడి) యొక్క లక్ష్యం వైకల్యంతో ముడిపడి ఉన్న అవమానం , పక్షపాతాలు, అపోహలు మరియు తప్పుడు అభిప్రాయాలను తొలగించడం , వైకల్యం కలిగి ఉన్న వ్యక్తులను సామాజికంగా చేర్చుకోవడాన్ని ప్రోత్సహించడం. డిఐడి అనేది ఒక ప్రత్యేకమైన ఇంద్రియ అనుభవం, దీనిలో పాల్గొనేవారు తమ నాలుగు ఇంద్రియాలను ఉపయోగించి చీకటిని అన్వేషించడానికి అనుమతిస్తుంది. ఇది ప్రపంచంలోనే అత్యంత విజయవంతమైన సామాజిక ప్రయోగాలలో ఒకటిగా గుర్తింపు పొందింది.

## పాటల విభావరి..



తెలంగాణ భాషా కల్చరల్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ చోటు రఘునందన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రవీంద్ర భారతి లో సిబ్బంది సినీసంగీత విభావారిలో పాల్గొనారు.:ముషీరాబాద్ /రవీంద్ర భారతి



**చిన్నారులు..** చిన్నారి కళాకారులత ో దేవసేన సిద్ధేమ్ డ్రా ఆర్ట్స :ముషీరాబాద్ మేజర్ న్యూస్

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య





**మొదటి పేజీ తరువాయి :** విద్యార్థులకు మెరుగైన విద్య అందించడమే తన లక్ష్యంగా స్కూల్ నిర్మించడం జరిగిందని అన్నారు. ప్రతిఒక్క విద్యార్థి ఉన్నతమైన చదువులు చదివి, ఉన్నతమైన పదువులను అధిరోహించాలని ఆకాక్షించారు. విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులను కార్పొరేటర్ రాగం అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్ రావు,ఎంయు దేవదాసు, ఎస్ ఎం సి ఛైర్మెన్ బస్వరాజ్, వార్డ్ మెంబర్ మరియు అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మెన్ శ్రీకళ, గోపాల్ యాదవ్, ఉపాధ్యాయులు అశ్రఫ్, మల్లికాంబ , షఫీ, సబియా తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ పెంపు హామీని వెంటనే అమలు పర్చాలి

## వికలాంగుల హక్కుల పోరాటం సమితి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : వికలాంగుల పెన్షన్ రూ.6000 వెలు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలకు రూ.4000 వెలు పెన్షన్ పెంచిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎం అర్ పి ఎస్ వి ఎచ్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఈ నెల 5వ తేదిన తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో మహాధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చారు.అందులో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ సర్కిల్ నుండి బారి ఎత్తున వికలాంగులు వృద్దులు వితంతువులు ఒంటరి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మహాధర్నా విజయవంతం చేయాలని కోరుతూ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్.వినయ్ అల్వాల్ సర్కిల్ ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వికలాంగుల పెన్షన్ రూ.6000 వృద్దులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్ రూ.4000 పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చి 7 నెలలు గడుస్తున్న పెంచిన పెన్షన్ ఇంకా అమలుచేయకపోవడం బాధాకరం.కావున ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి వెంటనే పెంచిన పెన్షన్ అమలు చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి (వి ఎచ్ పి ఎస్) డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎరుపలి.మంగమ్మ మల్కాజిగిరి మండల అధ్యక్షురాలు బండారి.లక్ష్మీ సెం వి ఎచ్ పి ఎస్ సీనియర్ నాయకులు వికలాంగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జి.సురేష్ శబానా, బేసిడ్ మల్లేష్, ఆర్. నరేందర్, ప్రణయ్ జి, సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలను పాటించండి – భవిష్యత్తును కాపాడుకోండి

**– జి. శంకర్ రాజు, పరిమితికి మించి ఆటోలో విద్యార్థులను తీసుకు వెళితే ఇక జైలుకే**





సికింద్రాబాద్ మేజర్ న్యూస్ జి. శంకర్ రాజు, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, బేగంపేట, హైదరాబాద్ మరియు వారి సిబ్బంధి అద్వర్యంలో బోల్టన్ స్కూల్, తివోలి సికింద్రాబాద్ విద్యార్తులకు రోడ్డు భద్రత మరియు నియమాల గురించి రోడ్డు ప్రమాదాలు మరియు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా అవగాహన కలుగ చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలో ఐదుగురికంటే ఎక్కువ విద్యార్థులు వున్నచో ఆ ఆటో ఎక్కరాదు మరియు డ్రైవర్ తాగివున్నా అలాంటి ఆటో లో ప్రయాణించరాదు అని అన్నారు. స్కూల్ యాజమాన్యం కూడా అలంటి ఆటోల పై నిఘా ఉంచాలి మరియు పోలీసులకు పిర్యాదు చేయాలి అన్నారు. అతి వేగంతో స్కూల్ బస్సులను నడిపే డ్రైవర్లను గుర్తించి యాజమాన్యం వారిపై తగిన చర్యలు తీసుకోవాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. అందుకు రహదారులపై విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి అని చెప్పడం జరిగింది. ట్రాఫిక్ పోలీసులు ఏవిధంగా రోడ్లపై ట్రాఫిక్ నియంత్రనలు చేస్తారు వాటిని గురించి చెప్పడం జరిగింది. ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు పిల్లలు (మైనర్లు) వాహనాలు నడపరాదని ఆది చట్టరీత్య నేరమని తెలిపినారు. అలా వాహనాలు నడిపినచో వాహన యజమానికి 25,000, వారికి 3 సంవత్సరాల జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంది. దీనితో పాటు, వాహనం యొక్క రిజిస్ట్రేషన్ ఒక సంవత్సరం పాటు రద్దు చేయబడుతుంది . పిల్లలకు చిన్నతనం నుండే ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కల్పించాలి అన్నారు, అంతెకాకుండా రోడ్డు భద్రత, నియమాల గురించి వారి యొక్క బోధనాంశాలలో కూడా చేర్చాలి అన్నారు. రహదారులపై క్రమశిక్షణగా వ్యవహరించాలి అన్నారు. పిల్లలు రోడ్డు దాటనప్పుడు ఏ విదమైన జాగ్రత్తలు పాటించాలి అని తెలియజేసారు. చిన్నతనం నుండే ట్రాఫిక్ నియమాల పై అవగాహన పెంచుకొని వాటిని పాటించాలి అని అన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్ గురించి వివరించడం జరిగింది.రోడ్ దాటునప్పుడు తప్పకుండ జీబ్రా లైన్ వద్ద మాత్రమే రోడ్ దాటాలి, ఫుట్ పాత్ లను ఉపయోగించుకోవాలి అన్నారు. సిగ్నల్ జంప్ చేయరాదు. అందరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలి, వాహనం వెనుక కూర్చున్న వ్యక్తి కూడా తప్పని సరిగా హెల్మెట్ ధరించాలి అని చెప్పారు మరియు వారికి కలిగిన సందేహాలను కూడా వివరించారు. ఇట్టి కార్యక్రమములో సుమారు 100 మంది విద్యార్థులు మరియు ప్రిన్సిపాల్ సుభాషిణి రావు, గాయత్రీ దేవి వైస్ ప్రిన్సిపాల్, చంద్ర శేఖర్ –క్యాంపస్ ఇంచార్జి మురళి కృా ఎష్ణ , వర ప్రసాద్ – ఏ ఓ. , అమితేష్– పి ఈ టి , రాజరత్నం, పవన్ శ్రీ, వరలక్ష్మి , రత్న దీపిక, రాజశేఖర్, చంద్రశేఖర్, బండారి, హరీష్ వారి సిబ్బంది పాల్గొన్నారు.

## మోకాలు నొప్పులతో బాధపడుతున్న వారికి ఎపిసీలర్ జాయింట్ రీసర్ఫేసింగ్ తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్‌లో





సికింద్రాబాద్ మేజర్ న్యూస్ : యువతలో కార్టిలేజ్ గాయాల కారణంగా తీవ్రమైన నొప్పితో బాధపడుతున్న వారికి ఏపీసీలర్ జాయింట్ రీసర్ఫేసింగ్ శస్త్ర చికిత్స ద్వారా మోకాలు మార్పిడి చేయకుండానే దెబ్బతిన్న కార్టిలేజ్ భాగాన్ని తిరిగి అమర్చే ఆధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిందని ఈ టెక్నాలజీ ద్వారానే తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా బేగంపేట కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో 40 సంవత్సరాల వ్యక్తికి సర్టిఫైడ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్, ఆర్థోపెడిక్, ఆర్తోస్కోపి సర్జన్ డాక్టర్ కుషాల్ హిపాల్ గోవాంకర్, స్టాక్ హోమ్ లోని కెరోలిన్ స్కా ఇన్స్టిట్యూట్ మాజీ ప్రొఫెసర్, ఏపీ సర్ఫ్ మెడికల్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ లైఫ్ రీడ్ తో కలిసి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు.

యువతలో కార్టిలేజ్ గాయాల కారణంగా మోకాలు నొప్పి ఎంతగానో కృాఎంగదీస్తుంది. ఇలాంటి వారికి ఎపిసీలర్ జాయింట్ రీసర్ఫేసింగ్ ఫోకల్ ఆస్టియోకాండ్రల్ లోపాలు, ఆస్టియో ఆర్థరైటిస్ గాయాల చికిత్సల కోసం నిర్దిష్టమైన ఇంప్లాంట్స్ తో కూడిన టెక్నాలజీని ఏపీసర్ఫ్ మెడికల్ అభివృాఎద్ధి చేసింది. కీళ్ల మార్పిడి శస్త్ర చికిత్స వరకు వెళ్లకుండా చూడటం, లేదా ఆలస్యం చేయడం ఈ పద్ధతి ద్వారా చేయవచ్చు. ఏపీసీలర్ మోకాలు ఇంప్లాంట్ ను ఎమ్మారై స్కాన్ ఆధారంగా రూపొందిస్తారు. డేటా ప్రాసెసింగ్ ద్వారా దెబ్బతిన్న మోకాలి ఉప్పరితలాన్ని వర్చువల్ 3 మోడల్ తయారుచేసి గాయాన్ని నిర్ధారిస్తారు. ఏపీసీలర్ పరికరాలతో దెబ్బతిన్న కణజాలాన్ని తొలగించడానికి ఆ ప్రాంతానికి సరిగ్గా సరిపోయే విధంగా ఇంప్లాంట్స్ తయారుచేస్తారు, ఇలా తయారు చేసిన తర్వాత శస్త్ర చికిత్స సమయంలో ఇంప్లాంట్ అమెరికాలో కచ్చితంగా పెరుగుతుంది.

ఈ సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ కుషాల్ మాట్లాడుతూ యువతలో పెరుగుతున్న మోకాలు గాయాలకు ఆధునికంగా అందుబాటులోకి వచ్చిన ఎపిసీలర్ జాయింట్ రీసర్ఫేసింగ్ శస్త్ర చికిత్స ద్వారా యుక్త వయసులోనే మోకాలు మార్పిడి వరకు వెళ్లకుండా చూడవచ్చని తెలిపారు. ఏపీసీలర్ అనేది స్వీడన్ నుంచి కష్టం మేడ్ ఇంప్లాంట్ అని తెలిపారు. ఈ శస్త్ర చికిత్స తర్వాత రోగి సాధారణ జీవితం గడువుతారు అన్నారు. ఈ పద్ధతి ద్వారా విదేశాల్లో వందలాది మంది రోగులకు ప్రయోజనం చేకూరిందని ఇప్పుడు భారతదేశంలో తెలుగు రాష్ట్రాల్లో మొట్టమొదటిసారిగా కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో శాస్త్ర చికిచ్చాను విజయవంతంగా నిర్వహించామని తెలిపారు.

ఈ సందర్భంగా చీఫ్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇన్స్టిట్యూట్ చైర్మన్, కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఏ వి గురవారెడ్డి మాట్లాడుతూ ఆధునిక టెక్నాలజీని ఎప్పటికప్పుడు అందివుచ్చుకుంటూ రోగులకు వైద్య సేవలను మరింత చేరువ చేసేందుకు కిమ్స్ సంక్షేమ హాస్పిటల్ కృాఎషి చేస్తుందని తెలిపారు. ఎపిసీలర్ జాయింట్ రీసర్ఫేసింగ్ పద్ధతిలో యుక్త వయసులో దెబ్బతిన్న కార్టిలేజ్ సైజును స్వీటీ స్కాన్ ద్వారా 3 ఇమేజ్ స్వీడన్ కు పంపి అక్కడినుంచి ప్రత్యేకంగా తయారు చేసిన ఇంప్లాంట్ల సాయంతో రోగికి దెబ్బతిన్న కార్టేజ్ భాగంలో అమర్చడం జరిగిందని తెలిపారు. ఈ శస్త్ర చికిత్సను మొట్టమొదటిసారిగా కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో నిర్వహించామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ సి ఓ ఓ సుధాకర్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా ఆసుపత్రిలో 15 నిమిషాల విద్యుత్ సరఫరా నిలిపివేత వల్ల రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగలేదు–డా. బి. నాగేందర్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ఃఉస్మానియా ఆసుపత్రికి విద్యుత్ సరఫరాను అందించే డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్‌వద్ద నెలకున్న స్వల్ప కారణంవల్ల బుధవారం మధ్యాహ్నం 1.20 నిమిషాలనుంచి,1.35 నిమిషాల సమయంలో ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా పూర్తిగా ఆగిపోవడంతో, వెంటనే తమ ఆసుపత్రి ఏలక్ట్రిషియన్లు తాత్కలికంగా జనరేటర్‌తోపాటు బ్యాటరీద్వారా విద్యుత్ సరఫరాను పునరుద్దరించి, రోగులకు అందించే వైద్య చికిత్సలోగాని, ఆపరేషన్ల నిర్వహణలోగాని ఏలాంటి అంతరాయం కలుగలేదని ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. బి. నాగేందర్ ఓ ప్రకటనలో తెలియజేశారు. కేవలం 10నుంచి 15 నిమిషాల వ్యవధివరకే ఆసుపత్రిలో విద్యుత్ సరఫరాకు కాస్త అంతరాయం కలిగిందని, అయితే వాటిని వెంటనే జనరేటర్,బ్యాటరీలద్వారా విద్యుత్‌ను సత్వరమే పునరుద్దరించి, ఆసుపత్రిలో రోజువారిగా నిర్వహించే,వైద్య సేవలు,శస్త్ర చికిత్సలకు ఏమాత్రం అంతరాయం కలుగకుండా పూర్తి చర్యలు తీసుకోవడం జరిగిందని డా. బి. నాగేందర్ పేర్కొన్నారు. ఔట్ గోయింగ్ హెచ్.టి. జంపర్ కేబుల్ సి.టి.పిటి.అండ్ ఎల్.టి. ప్యానల్ బోర్డు సమస్యవల్ల ఆసుపత్రిలో విద్యుత్ సరఫరాకు కాస్త అంతరాయం కలిగిందని,అందుకు చింతిస్తున్నామని ఆయన తెలిపారు.

## గీతం అధ్యాపకురాలికి సీఎస్ఐఆర్ పరిశోధనా ప్రాజెక్టు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ సెన్స్, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ గౌసియా బేగంకు ది కౌన్సిల్ ఆఫ్ సైటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సీఎస్ఐఆర్) ప్రతిష్టాత్మక పరిశోధన ప్రాజెక్టును మంజూరు చేసినట్టు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. కాస్కేడ్ ఉత్ప్రేరకం ద్వారా కోఎంజెమ్ పునరుత్పత్తితో సమన్వయ ఫోటో– బయోక్యాటలిటిక్ హైడ్రోజన్: ఉత్పత్తి' పేరిట చేపడుతున్న ఈ పరిశోధన ప్రాజెక్టు 36 నెలల వ్యవధిలో పూర్తిచేయాలని సీఎస్ఐఆర్ వర్గాలు వెల్లడించినట్లు తెలిపారు.యాస్పైర్ పథకం కింద ఈ పరిశోధనకు గాను రూ.25.42 లక్షల గ్రాంటును మంజూరు చేశారని, డాక్టర్ గౌసియా బేగం ఈ ప్రాజెక్టుకు ప్రధాన పరిశోధకురాలిగా వ్యవహరిస్తారన్నారు. ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ)తో పాటు లెక్చర్షిప్ (నెట్) లేదా గేట్ అర్హత సాధించిన వారు ఈ ప్రాజెక్టులో జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్) గా పనిచేయవచ్చని, వారికి నెలకు రూ.37 నేల స్టయిఫండ్ లభిస్తుందని తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు మరింత సమాచారం కోసం డాక్టర్ గౌసియాను 70933 41504లో సంప్రదించాలని, లేదా qbegum @gitam.eduకు ఈ–మెయిల్ చేయాలని సూచించారు. సీఎస్ఐఆర్ నుంచి పరిశోధనా ప్రాజెక్టు పొందిన డాక్టర్ గౌసియా బేగంను గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ఇన్చార్జి ప్రిన్సిపాల్. డాక్టర్ ఎం.జి తదితరులు అభినందించి, గడువులోగా పరిశోధనను పూర్తిచేయమని సలహా ఇచ్చినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

IN THE COURT OF HON'BLE II ADDL DIST JUDGE, RANGA REDDY DISTRICT, AT:L.B.NAGAR
O.P.No. 173 OF 2023
Between.
Ch. Bikshapathi ..Petitioner
AND
K.Vishveshwar Rao and another ...Respondents
To,
Kammari vishweshwar, S/o. Kammari Sangameshwar, R/o. H.No. 1283, Mahankali Nagar, Durga Bhavani Temple, Kukatpally,Medchal Malkajgiri Dist-72
( Respondent-No.1 )
Whereas, Ch. Bikshapathi have instituted the above claim against you for compensation. You are hereby summoned to appear before this Hon'ble Court by person or through an Advocate on Dated 22-07-2024, at 10.30 A m. to answer the same, failing which the case will be disposed off ex parte
( BY THE ORDER OF THE HON'BLE COURT )
P. SANGAMESHWAR,
Advocates
106, B-Block. Prajay Alkapuri Apartment. Green Hills Colony. R. R. Dist

## కొత్తబ్రాహ్మణపల్లిలో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యేచే భూమిపూజ

**– వివరాలు వెల్లడించిన మండల కో–ఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 03): మాడ్గుల మండలం కొత్తబ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిచే వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ కార్యక్రమం ఉంటుందని మండల కో–ఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి తెలిపారు. ఉదయం 10–30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎంపిటిసిలు, సింగిల్‌విండో డైరెక్టర్లు,కాంగ్రెస్ తాజా మాజీ సర్పంచ్‌లు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని జోజిరెడ్డి కోరారు. ఈమేరకు అభివృద్ధి పనులకు భూమపూజ కార్యక్రమ వివరాలను ఆయన బుధవారం మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ వెల్లడించారు.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT : L.B. NAGAR
O.S.No. 483 of 2024
Between:
B. Naresh Kumar And Others ...Plaintiffs
And
The Tahildar, Abdullapurmet Revenue Mandal, R.R. District and Another ...Defendants
To
ALL CONCERNED
Take notice that the Plaintiffs filed the above Suit for Declaration declaring the Plaintiffs are the Legal Heirs of Late UMARANI BURUGU, W/o. B. Naresh Kumar in respect of the suit schedule properties and the suit is stands posted to 31.07. 2024, If any person or persons having any objections or claims they may appear on 31. 07. 2024 at 10.30 a.m. either in person or through an Advocate, failing which the matter will be decided basing on the documents available on record.
SCHEDULE PROPERTY - A
All that the Piece and parcel of open land bearing Plot No. 107 North Part) AND Plot No. 106 South Part, admeasuring an area of 133.33 Sq. Yards or its equivalent to 111.47 Sq. Mtrs in Survey Nos. 644 and 645, 646/A, Situated at Turkayamjal Village, Abdullapurmet Rvenue Mandal (Erstwhile Hayath Nagar Revenue Mandal), Ranga Reddy District Erstwhile Turkayamjal Grampanchayat, now under Turkayamjal Municipality, Registration Sub-District : Vanasthalipuram and bounded by North : Plot No. 106 North Part, South : Pot No. 107 South Part, East : Plot No. 110 & 111, West: 30' Wide Road
SCHDULE PROPERTY - B
All that the Open Plot No. 408 Middle Part, in Survey Nos. 127/P, 128,136/P, 137/P, 138/P, 139/P, 145/P and 154/A, Area 140 Sq. Yards or 117 Sq. Mtrs, Situated at Ghatkesar Village and Gram Panchayat, Ghatkesar Mandal, R.R. District under SRO Ghatkesar and bounded by North: Plot No. 408 Part, South : Pot No. 408 Part, East : Plot No. 401, West : 40' Wide Road
(BY ORDER OF COURT)
Sd/- M/s. Y. Ravi Kiran V. Swapna
Advocates, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE ADDL JUNIOR CIVIL JUDGE CUM VII ADDL M.M. COURT AT:HAYATHNAGAR.
OS .No. 485 of 2024
Between:-
1. Namani Lakshmamma, W/o Late Namani Laxminarayana, Aged about 60 years, Occ:Household, R/o. H.NO.9-49,R K Nagar, TattiAnnaram, RangaReddy Dist, T.S. 2. Chiluveru Anasuya, W/o Chiluveru Satyanarayana D/o Late Namani Laxminarayana, Aged about 45 years, Occ:Household, R/o. H.NO.9-49,R K Nagar, TattiAnnaram, Ranga Reddy Dist, T.S. 3. Munagapati Manemma, W/o M.Paramesh D/o Late Namani Laxminarayana, Aged about 42 years, Occ:Household, R/o. H.NO.5-34/10/WP, Sainathcolony,Injapur, RangaReddy Dist, T.S. 4. Jella Ramadevi, W/o J.Srinivasulu D/o Late Namani Laxminarayana, Aged about 40 years, Occ:Household, R/o. H.N0.3-55,Devarakonda,Nalgonda Dist, T.S. 5. Namani Ramanadham, S/o Late Namani Laxminarayana, Aged about 34 years, Occ:Pvt.employee, R/o. H.NO.9-49, R K Nagar, TattiAnharam, RangaReddy Dist, T.S.
And
1. The Tahsildar Abdullapurmet mandal , Rangareddy .Dist, Telanagana State.508101
2. All concerned ...Defendents
Whereas the above named Plaintiffs have filed the above suit seeking the Granting a declaration that the plaintiffs are legal heirs of the Late. Namani Laxminarayana S/o Namani Chinnaiah. Therefore, D2) All concerned are hereby requested to appear before the Hon'ble ADDL JUNIOR CIVIL JUDGE CUM VII ADDL M.M. COURT AT:- HAYATHNAGAR court at 10.30 A.M. on 31-07-2024 either in person or through Counsel duly instructed if you have any objection. Otherwise the matter will be heard and decided exparte in your absence.
//BY ORDER OF THE COURT //
M/s GK LEGAL FIRM
VANAM VINODKUMAR Advocate
#Flat No.G3, HNo.4-176/4, Raghavendra Residency, RCI Road, Sri Satya Sai Nagar, Jillelguda, Balapur, Hyderabad. Ph:- 9949417431

# జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ కల్పించాలి -గౌటి రామకృష్ణ

- అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో పారదర్శకత పాటించాలి -సద్దాం
- జర్నలిస్టుల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లండి
- జర్నలిస్టులకు ఉచిత టోల్గేట్ సౌకర్యం కల్పించాలి -టిజెఎస్ఎస్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో 50 శాతం రాయితీ కల్పించాలని తెలంగాణ జర్నలిస్టు సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. కొన్ని ప్రైవేటు పాఠశాలలో డీఈవోలు ఇస్తున్న సర్క్యులర్‌ను సైతం పట్టించుకోకపోవడం బాధాకరంగా ఉందని ఈ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ కచ్చితంగా అందించే విధంగా చూడాలని కోరారు. జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అక్రిడేషన్ కార్డుల జారీ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ జర్నలిస్ట్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందించారు. అనంతరం గౌటి రామకృష్ణ మాట్లాడుతూ కొన్ని సంస్థలు అక్రిడేషన్ కార్డులను అమ్ముకుంటున్నాయని, వాటిపై కఠిన చర్యలు చేపట్టాలని విన్నవించారు. చెన్నై ప్రభుత్వం తరహా పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో 50 శాతం రాయితీ కల్పించాలని కోరామన్నారు. జర్నలిస్టులకు ఫ్రీ టోల్గేట్ అమలుతో పాటు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని సూచించామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు సద్దాం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జర్నలిస్టులకు చాలా ఇబ్బందులు కలిగాయని ప్రస్తుతం రేవంత్ సర్కార్ ఈ సమస్యలపై దృష్టి సారించి తీర్చాలన్నారు. అదే విధంగా జర్నలిస్టుల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి కి వినతిపత్రం అందజేస్తామని సద్దాం తెలిపారు. జర్నలిస్టుల సమస్యపై ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి సానుకూలంగా స్పందించారని చెప్పారు. త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీధర్ యాలాల, జాయింట్ సెక్రెటరీ శంకర్, ఉపాధ్యక్షుడు వెంపటి విజయ్ కుమార్, కోశాధికారి సతీష్, సోషల్ మీడియా కన్వీనర్ కృష్ణమోహన్, ప్రసాద్, కార్యవర్గ సభ్యులు బ్బాస్, సమీర్, సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరిన కాంగ్రెస్ నాయకులు





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : బీజేపీ శక్తివంతమైన పార్టీ అని, అందరి చూపు బీజేపీ వైపే ఉందని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి.గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి తాండ కు చెందిన కాంగ్రెస్ నాయకులు బుధవారం మహేష్ ,నరసింహ, సిద్దు, డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి వారికి బీజేపీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ అందరి చూపు బీజేపీ వైపే ఉందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి అనేక మంది బీజేపీలో చేరుతున్నారని తెలిపారు.గతంలో ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీజేపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో అతి తక్కువ కాలంలోనే చేసి చుపించిందని పేర్కొన్నారు.అణగారిన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ప్రజా సంక్షేమం,అభివృద్ధే ఏకైక అజెండాగా ముందుకు సాగుతున్న బీజేపీ పార్టీని ఎదుర్కొనే సత్తా ఏ పార్టీకి లేదని అన్నారు. బీజేపీ పార్టీని నమ్మి చేరిన వారికి అన్ని విధాల అండగా ఉంటామన్నారు. కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం తప్పక లబిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్ , సీనియర్ నాయకులు శేఖర్, ప్రభాకర్, మన్నే రమేష్, ప్రసాద్ ,మహేష్, నరసింహా, ప్రసాద్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమన్వయంతో కలిసి పనిచేద్దాం

## ఇ.వి.డి.యం కమిషనర్ రంగనాథ



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): వర్షాకాలం వేళ ఇ. వి. డి. యం విభాగం మరియు పోలీసులు సమన్వయంతో పని చేసి నగరంలో వర్షం నిలువకుండా తగు చర్యలు తీసుకుందామని జీహెచ్ఎంసీ ఎన్ఫోర్స్మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్ మేనేజ్మెంట్ కమిషనర్ తెలిపారు. వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని నగరంలో వర్షంనీరు రోడ్లపై నిలిచిపోకుండా ముందస్తు జాగ్రత్త పడేందుకు ఇ. వి. డి. యం కమిషనర్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ అదనపు కమిషనర్ తో పాటు ట్రై కమిషనరెట్ల (హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ )పరిధిలోని డీసీపీలు, ఏసీపీలు, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా అధిక వర్షపాతం నమోదైనప్పుడు అక్రమణలకు గురైన ప్రాంతాలలో పాటు, వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద నీరు నిలువ కుండా ముందస్తుగా తీసుకోవాల్సిన చర్యలతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెట్టే విధంగా ఫుట్ పాట్ లపై ఆక్రమణ చేసి వ్యాపారాలు నిర్వహించుకునే వారిని తొలగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం చర్చించడంతో పాటు ట్రాఫిక్ అధికారులు తమ పరిధిలోని ప్రధాన వాటర్ లాగింగ్ పాయింట్లను గుర్తించి వరద నీటి త్వరగా తరలించే మార్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కమిషనర్ అధికారులకు తెలియజేసారు.

## శేరిలింగంపల్లి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

### రంగారెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు జగదీశ్వర్ గౌడ్ వినతి



మాదాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలనీ బుధవారం రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబుని బుధవారం శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. నియోజకవర్గంలోని పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులకు,నిర్మాణంలో ఉన్న అభివృద్ధి పనులకు సహకరించి నిధులు మంజూరు చేయాలనీ జగదీశ్వర్ కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో పేద ప్రజలకు అండగా ఉండే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

## పూల మొక్కలతో బహిరంగ మూత్ర విసర్జనకు చెక్



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : వైఎంసిఏ చౌరస్తాలో ఫుట్ పాత్ పై మూత్ర విసర్జన చేయకుండా జిహెచ్ఎంసి అధికారులు పూల మొక్కలను ఏర్పాటు చేశారు. బుధవారం డిప్యూటీ కమిషనర్, అంబర్పేట్ మారుతి దివాకర్, ఎం ఓ హెచ్ హేమలత, సానిటరీ సూపర్వైజర్ తిరుపతి నాయక్ ల ఆధ్వర్యంలో బహిరంగ మూత్ర విసర్జనకు చెక్ పెట్టారు. రాత్ర సమయాల్లో గుర్తుతెలియని వ్యక్తులు మలమూత్ర విసర్జనలు చేస్తుండడంతో ఫుట్ పాత్ అపరిశుభ్రంగా మారింది. ఉదయం వాకర్స్ , పాదా చారులకు తీవ్ర ఇబ్బందులు తలెత్తునడంతో ఈ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు అధికారులు చేశారు. దీంతో బహిరంగ మలమూత్ర విసర్జనలకు తెరపడినట్లు అయిందని ఆ ప్రాంతంలోని వ్యాపారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఇదే పద్ధతిలో ఫుట్ పాత్ ఆక్రమణలను కూడా అడ్డుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఏ సోమయ్య, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు

## శానిటేషన్‌పై ఆకస్మికంగా తనిఖీ చేసిన కమిషనర్ ఆమ్రపాలి కాట





హైదరాబాద్, మేజర్ న్యూస్ సిటీ ప్రతినిధి : జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట నగరంలో పలు ప్రాంతాల్లో శానిటేషన్ పరిశీలన చేయుటకు బుధవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ నారాయణగూడ క్రాస్ రోడ్ వద్ద శానిటేషన్ పై ఆకస్మికంగా తనిఖీ చేసారు ఈ సందర్భంగా కమిషనర్ నిర్మించిన మార్కెట్ గదులను కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలని జోనల్ కమీషనర్ ను ఆదేశించారు. శంకర్ మట్ వద్ద రాంకీ ఆర్ ఎఫ్ సీ వెహికిల్ డ్రైవర్ తో కమిషనర్ మాట్లాడి చెత్త తరలింపు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ విద్యార్థితో మాట్లాడుతూ... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, చెత్తను స్వచ్ఛ ఆటో లకు అందించే విధంగా తోటి విద్యార్థులకు అవగాహన కల్పించి స్వచ్ఛ హైదరాబాద్ సాధనకు కృషి చేసే విధంగా ప్రయత్నించాలని కమిషనర్ విద్యార్థినికి వివరించారు. కమిషనర్ వెంట శానిటేషన్ అడిషనల్ కమిషనర్ రవి కిరణ్ పాల్గొన్నారు.

# 213 మంది ఖైదీల విడుదల







కాప్రా, మేజర్ న్యూస్ : తెలంగాణ వ్యాప్తంగా వివిధ జైళ్ళలో ఉన్న సత్ప్రవర్తన కలిగిన జీవిత ఖైదీలు, దీర్ఘకాల జైలు శిక్ష అనుభవిస్తున్న 213 మంది ఖైదీలను తెలంగాణ ప్రభుత్వం క్షమాభిక్షపై ముందస్తుగా విడుదల చేసింది. ఈ కార్యక్రమాన్ని చర్లపల్లి కేంద్రకారాగారం నందు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా హాజరైనారు. ఈ సందర్భంగా విడుదలవుతున్నటువంటి ఖైదీల అందరికి కేంద్రకారాగారం చర్లపల్లిలో .ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ అకెళ్ళ రాఘవేంద్ర ప్రముఖ సైకాలజిస్ట్ ఫ్యామిలీ కౌన్సిలర్ జాస్తి రాజేశ్వరి కౌన్సిలింగ్ నిర్వహించారు.అనంతరం జరిగిన సభలో జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సౌమ్య మిశ్రా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజావాణి కార్యక్రమంలో కొంతమంది ఖైదీల బంధువులు ఖైదీల విడుదల గురించి ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని తదనుగుణంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హై కోర్ట్ జస్టిస్ తో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ముఖ్యమంత్రి ఏర్పాటు చేయడం జరిగిందని, జైళ్ళ శాఖ రూపొందించిన ఖైదీల జాబితాలోని ప్రతి ఖైదీ కేసు వివరాలను కమిటీ నిశితంగా పరిశీలించి కేంద్ర రాష్ట్ర చట్టాలకు అనుగుణంగా ఆమోదించడం జరిగిందని తెలిపారు. తదనుగుణంగా మొత్తం 213 మంది ఖైదీలను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను వెలువరించింది. అందులో 205 మంది జీవిత ఖైదీలు 8 మంది దీర్ఘకాలిక శిక్ష విధించబడినటువంటి ఖైదీలు 35 మంది మహిళా ఖైదీలు ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రతిపాదనలను ఆమోదించిన గవర్నర్ కి డాక్టర్ సౌమ్యా మిశ్రా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రతిపాదనలు ఆమోదించి పంపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, హెూం సెక్రటరీ జితేందర్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు. నేడు విడుదలవుతున్నటువంటి ఖైదీలు జైల్లో ఉన్న రోజులలో వివిధ రంగాల్లో వృత్తి విద్యా శిక్షణ, విద్యాభ్యాసం పొందడం జరిగిందని వారు ఆ శిక్షణ ఉపయోగించుకొని విడుదల అనంతర జీవితం లో సంతోషంగా జీవించాలని సమాజం పట్ల బాధ్యతతో నేర రహిత జీవితం గడపాలని, కొత్త జీవితాన్ని ప్రారంభించాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వహించిన జాబ్ మేళాలో జైళ్ళ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న మైనేషన్ ఫ్యూయల్ స్టేషన్లలో, పరిశ్రమలలో పనిచేయుటకు 70 మంది విడుదలవుతున్న ఖైదీలకు జాబ్ ఆఫర్ లెటర్ జైళ్ల శాఖ తరపున డాక్టర్ సౌమ్య మిశ్రా అందజేశారు. మహిళా జైలు నుంచి విడుదలవుతున్నటువంటి ఎనిమిది మంది ఖైదీలకు ఉషా కుట్టు మిషన్లను అందజేశారు.ఈ సందర్భంగా జైళ్ళ శాక ఇన్స్పెక్టర్ జనరల్ అడ్మిన్ (అడ్మిన్) రాజేష్ , వెల్ఫేర్ ఐజి ఎన్ మురళి బాబు, వరంగల్ రేంజ్ డిఐజి ఎం సంపత్ ఖైదీలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్రకారాగారము హైదరాబాద్ పర్యవేక్షణ అధికారి నవాబ్ శివకుమార్ గౌడ్, మహిళా జైల్ పర్యవేక్షణ అధికారి లక్ష్మీ గోపీనాథ్, వరంగల్ ఓపెన్ జైలు పర్యవేక్షణ అధికారి కళాసాగర్ లు పాల్గొన్నారు. కార్యక్రమానికి సంధానకర్తగా చర్లపల్లి జైలు పర్యవేక్షణ అధికారి సంతోష్ కుమార్ రాయ్ వ్యవహరించారు. కార్యక్రమం లో వివిధ జైళ్లకు చెందిన అధికారులు, సిబ్బంది, ఖైదీల బంధువులు పాల్గొన్నారు.

## అశ్వరావుపేట ఎస్సైని వేధిస్తున్న సిఐ జితేందర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

**- ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి - తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నేతల డిమాండ్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అశ్వరావుపేట ఎస్సై శ్రీరాములు శ్రీనివాసును వేధింపులకు గురిచేస్తున్న సిఐ జితేందర్ రెడ్డిని సస్పెండ్ చేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాల సంఘాల జేఏసీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. మాల కులానికి చెందిన ఎస్సైను తాను వేధించడమే కాకుండా స్టేషన్లోని ఇతర సిబ్బంది సైతం విధినిర్వహణలో ఎస్సై కు సహకరించకుండా చేస్తున్నాడని అన్నారు. తాను చేస్తున్న ఇల్లీగల్ భూముల దందాకు సహకరించ నందునే ఎస్సై ను కులం పేరిట వేధించడం సరికాదని చెప్పారు. గతంలో ఈ సీఐ అశ్వరావుపేట ఎస్సైగా ఉన్నప్పుడు దొంగ నోట్ల మార్పిడి చేస్తున్న వాళ్లకు సహకరిస్తున్నాడని అప్పటి అధికారులు విధుల నుండి సస్పెండ్ చేసిన విషయం అందరికీ తెలుసునని గుర్తు చేశారు. ఇతని వల్ల భద్రాచలం ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు పడినట్లుగా ఇప్పటికీ బాధితులు చెప్పుకుంటారని అన్నారు. అటువంటి వ్యక్తి నేడు సీఐగా అదే ప్రాంతంలో తన అవినీతి కార్యక్రమాలకు తెరలిపోయాడని వెల్లడించారు. తనకు సహకరించని అధికారులను వేధింపులకు గురి చేస్తూ , తన ఇష్టారీతిన విధులను నిర్వర్తిస్తున్నాడని పేర్కొన్నారు. కనుక అవినీతి అధికారిని ప్రభుత్వం వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కులం పేరిట ఎస్సై శ్రీనివాసుని దూషించడం చట్టరీత్యా నేరమని అన్నారు. ఇతనిపై ప్రభుత్వం చర్యలు తీసుకోని యే డల, ఎస్సై కు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి : డిప్యూటీ కమిషనర్ తిప్పర్తి యాదయ్య

ఎల్ బి నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గృహజ్యోతి పథకం క్రింద ప్రయోజనం పొందేందుకు ప్రజా పాలన అప్లికేషన్ల డేటాను సరిదిద్దడానికి సులభతరం చేయడం కోసం హయత్ నగర్ సర్కిల్ పరిధిలోని ఈ దిగువ తెలిపిన ప్రాంతాలలో ప్రజాపాలన సేవ కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని డిప్యుటీ కమీషనర్ తిప్పర్తి యాదయ్య తెలిపారు. ప్రజలు అందరూ ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని అయన విజ్ఞప్తి చేసారు. నాగోల్ డివిజన్ : వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, లలితా నగర్ మోడల్ మార్కెట్ బిల్డింగ్, లలితా నగర్, నాగోల్.మన్సూరబాద్ డివిజన్లి : వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, జడ్జెస్ కాలనీ మోడల్ మార్కెట్ బిల్డింగ్, జడ్జెస్ కాలనీ మన్సూరబాద్.

హయత్ నగర్ డివిజన్లి : వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, హయత్ నగర్ ఓల్డ్ విలేజ్, హయత్ నగర్.బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ : వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, ఎన్జివో కాలనీ మోడల్ మార్కెట్ బిల్డింగ్, ఎన్జివో కాలనీ, వనస్థలిపురం.హయత్ నగర్ సర్కిల్ పరిధిలో నివసిస్తు గృహజ్యోతి పథకం క్రింద లబ్ధి పొందుట కొరకు అర్హత కలిగిన వారు పైన తెలిపిన కేంద్రాలకు వెళ్లి వారు గతము లో దరఖాస్తు చేసుకున్న డేటాను సరిదిద్దుకోవాల్సిందిగా కోరుతున్నాము ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధి దారులను కోరడమైనది ఇట్లు డాక్టర్ తిప్పర్తి యాదయ్య, డిప్యూటీ కమిషనర్, సర్కిల్ 3 హయత్ నగర్, జిహెచ్ఎంసి.



## పార్సీగుట్ట న్యూ అశోక్ నగర్ నూతన కమిటీ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అర్బన్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కమిటీ న్యూ అశోక్ నగర్ పార్సిగుట్ట సికింద్రాబాద్ నూతన కార్యవర్గ సమావేశంలో బస్తీ కమిటీలో ఐదు మంది సభ్యులకు కమిటీలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆలూరి అశోక్, వైస్ ప్రెసిడెంట్ డప్పు మల్లికార్జున్ మాదిగ, జాయింట్ సెక్రెటరీ కొంపల్లి, చేన్న శ్రీనివాస్, ఆర్గనైజర్ పెందూరి రాజకుమార్ ఐదు మంది సభ్యులను న్యూ అశోక్ నగర్ పార్సిగుట్ట అర్బన్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు మల్లేష్ మరియు జనరల్ సెక్రటరీ బి. వేణుగోపాల్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. డప్పు మల్లికార్జున్ మాట్లాడుతూ దండోరా సామాజిక ఉద్యమకారుడుగా ఉన్న నాకు బస్తీ పాలన నిర్ణయాల్లో భాగం చేసే బాధ్యతనిచ్చి అక్కున చేర్చుకున్నారు. నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతాయుతంగా పనిచేస్తానని, బస్తీ వాసులకు తమ వంతు సహకారాన్ని అందిస్తానని బస్తీ డెవలప్మెంట్ లో భాగం అవుతానని తెలుపుతూ మరొకసారి అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తున్నానని అన్నారు.

## గృహజ్యోతి పథకం లబ్ధిదారుల పత్రాల సవరణ కేంద్రాలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గృహజ్యోతి పథకం క్రింద ప్రయోజనం పొందేందుకు జకియా సుల్తానా డిసి సర్కిల్ 4 ఆదేశాను సారం ప్రజా పాలన అప్లికేషన్ల డేటాను సరిదిద్దడానికి ఎల్బీనగర్ నగర్ సర్కిల్ పరిధిలోని ఈ దిగువ తెలిపిన ప్రాంతాలలో ప్రజాపాలన సేవ కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని హస్తినాపురం డివిజన్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అందోజు సత్యం చారి ఒక ప్రకటనలో తెలిపారు.వనస్థలిపురం డివిజన్ : వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, FCI కాలనీ, వనస్థలిపురం.హస్తినాపురం డివిజన్: వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, నందనవనం, హస్తినాపురం.చంపాపేట్ డివిజన్: వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, చంపాపేట్.లింగోజిగూడ డివిజన్ : వార్డ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, లింగోజిగూడ లో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎల్బి నగర్ సర్కిల్ పరిధిలో నివసిస్తు గృహజ్యోతి పథకం క్రింద లబ్ధి పొందుట కొరకు అర్హత కలిగిన వారు పైన తెలిపిన కేంద్రాలకు వెల్లి వారు గతములో దరఖాస్తు చేసుకున్న డేటాను సరిదిద్దుకోవాల్సిందిగా కోరుతున్నాము ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ది దారులను ఆయన కోరారు.

## కూకట్పల్లి సీఐ ముత్తుకు శుభాకాంక్షలు తెలిపిన బండి మధుసూదన్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్, కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ సిఐగా కొత్తపల్లి ముత్తు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా రెయిన్బో విస్టాస్ రాక్ గార్డెన్ అసోసియేషన్ అధ్యక్షులు బండి మధుసూదనరెడ్డి సంఘం నభ్యులు రామ్, ప్రమోద్ రెడ్డి, ప్రసాద్, శ్రీపాద్, పూసపాటి దీప్తి లు సిఐ ముత్తును మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



కాప్రా, మేజర్ న్యూస్. డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ లోని సెయింట్ తెరిస్సా హైస్కూల్ యాజమాన్యంతో బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సమావేశమై పేద విద్యార్థులకు స్కూల్ ఫీజు లో రాయితీ ఇవ్వాలని కోరారు. సాను కూలంగా స్పందించిన యాజమాన్యం తప్పక చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో%తీ% డివిజన్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి గ్రేటర్ నాయకులు సాయి జెన్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఓబిసి విభాగం తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా రాజ్‌కుమార్ యాదవ్

- నియామక పత్రం అందజేసిన ఆల్ ఇండియా చైర్మన్ అజయ్‌సింగ్ యాదవ్
- బడుగుల సంక్షేమానికి ముందుకు సాగుతా
- పార్టీ పటిష్టతలో భాగస్వామినవుతా : రాజ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్న్యూస్ః కాంగ్రెస్ పార్టీ ఓబిసి విభాగం తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా ఇబ్రాహింపట్నం నియోజకవర్గం మునగనూరుకు చెందిన రాజ్‌కుమార్ యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు డిల్లీలోని కాంగ్రెస్ భవన్‌లో జరిగిన నేషనల్ ఇగ్జిక్యూటివ్ మీటింగ్‌లో కాంగ్రెస్ పార్టీ అల్ ఇండియా ఓబిసి చైర్మన్ కెప్టెన్ అజయ్‌సింగ్ యాదవ్ ఉత్తర్వులు జారీ చేస్తు నియామక పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పార్టీ విధాలకనుగుణంగా పార్టీ పటిష్టత కోసం పని చేస్తున్న రాజ్‌కుమార్ యాదవ్ రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టతతో పాటు బడుగుల సంక్షేమం కోసం పని చేయాలని ఈ సందర్భంగా అజయ్‌సింగ్ యాదవ్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ క్రియా శీలక కార్యకర్తగా పార్టీ ఇచ్చే అన్ని కార్యక్రమాలో భాగస్వామినవుతు పార్టీ పటిష్టత కోసం చేస్తున్న తన సేవలను గుర్తించి తనను కాంగ్రెస్ పార్టీ ఓబిసి విభాగం తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా నియమించడం సంతోషదాయకంగా ఉందని, పార్టీ కోసం పని చేసేన వారిని పార్టీ గుర్తిస్తుందని ఈ సందర్భంగా రాజ్‌కుమార్ యాదవ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో తనను తెలంగాణ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా నియమించినందుకు మరింత పట్టుదలతో పని చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన ఆల్ ఇండియా చైర్మన్ అజయ్‌సింగ్ యాదవ్, అంబర్‌పేట్ శ్రీనివాస్‌యాదవ్, ఆంధ్రప్రదేశ్ ఇన్‌చార్జ్, తెలంగాణ రాష్ట్ర ఇన్‌ఛార్జ్ సరోజ్‌భాయ్, క ర్ణాటక ఇన్‌చార్జ్ మురలీకృష్ణ, చెన్నై రాష్ట్ర ఇన్‌చార్జ్ కేతుపురి వెంకటేష్‌లకు ఈ సందర్భంగా రాజ్‌కుమార్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# భాగ్యనగర్ జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో సైదాబాద్ ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట ధర్నా



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: భాగ్యనగర్ జిల్లా మహిళా మోర్చా ఆధ్వర్యంలో బుధవారం సైదాబాద్ తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముసరాంబా కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర మహిళలకు వెంటనే మహిళలకు ఫ్లోర్కు 2500, మహిళా విద్యార్థులకు స్కూటీ, ఇతర హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ఈ పోరాటం కొనసాగించాలని ప్రభుత్వానికి హెచ్చరించారు.అనంతరం సైదాబాద్ ఎమ్మార్వో కి వినతిపత్రం అందించారు....

# ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా రోడ్డు బ్యూటిఫికేషన్ పనులు చేపట్టాలి

## బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ః బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీఓస్‌కాలనీలో జరుగుతున్న రోడ్డు బ్యూటిఫికేషన్ పనుల వల్ల వాహనదారులకు, కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సంబందిత అధికారులను కోరారు. కాలనీ వాసుల సమాచారంతో బ్యూటిఫికేషన్ పనులను పరిశీలించి ప్రజలు, కాలనీ వాసులకు ఇబ్బందులు కలుగకుండా పనులు చేపట్టాలని కార్పోరేటర్ అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సభ్యులు వేముల జైపాల్‌రెడ్డి, న్యూటన్, శ్యామ్, శరత్‌కుమార్, ఇషాక్, కృష్ణ, మధు, కరుణాకర్, వికాస్, నరసింహరెడ్డి, వెంకట్‌రెడ్డి, కళాచైతన్య తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం కాలనీలలో పర్యటించిన జిహెచ్‌ఎమ్‌సి జోనల్ కమిషనర్, కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ః వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి జిహెచ్‌ఎమ్‌సి ఈస్ట్ జోనల్ కమీషనర్ హేమంతా కేశవ్ పాటిల్, కార్పోరేటర్ రాగుల వెకంటేశ్వర్‌రెడ్డి బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని పెద్ద గుట్టతో పాటు వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో పర్యటించారు. పెద్ద గుట్ట ( సోమనాథక్షేత్రం ) నుండి వర్షాలు వచ్చిన ప్రతి సారీ పెద్ద మొత్తంలో వరద నీటితో పాటు ఇసుక కూడా కొట్టుకు వచ్చి కాలనీలను ముంచెత్తుతుందని తద్వారా డ్రైనేజీలు నిండి మురుగునీరు కాలనీలలో పారుతుందని ఈ సందర్భంగా కార్పోరేటర్ జోనల్ కమీషనర్‌కు వివరించారు. దీంతో రహదారులు కూడా ఛిద్రమై అస్తవస్థంగా తయారవుతున్నాయన్నారు. అందుకోసం క్రిష్టియన్ కాలనీ సాగర్ రహదారి పక్కన డెల్టా ఆసుపత్రి నుంచి ఎచ్.పి పెట్రోల్ బంక్ వరకు ఉన్న వరదనీటి కాలువను పునరుద్ధరించి వరద నీరు సాఫీగా వెల్లే విధంగా చూడాలని కోరారు. పెద్ద గుట్ట నుంచి వచ్చే వరద నీరు మూలంగా వనస్థలిపురం డివిజన్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీ, రాజిరెడ్డి కాలనీ, హస్తినాపురం ఈస్ట్ కాలనీలు, వెంకటరమణ కాలనీ, పద్మావతీనగర్ కాలనీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని కార్పోరేటర్‌తో పాటు కాలనీల వాసులు జోనల్ కమీషనర్‌కు వివరించారు. సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించిన జోనల కమీషనర్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపినట్లు కార్పోరేటర్ చెప్పారు. వనస్థలిపురం కాలనీల సమస్యల పరిష్కారం కోసి కార్యాలయంలో కలిసిన మరుసటి రోజే కాలనీలను సందర్శించిన జోనల్ కమీషనర్‌కు కాలనీల వాసుల తరపున కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణ కోసం స్నేక్స్ సొసైటీ ముందడుగు

**సొసైటీ ఆధ్వర్యంలో 225 కిలోమీటర్ల పొడవున కాలినడకన రోడ్డు కిరువైపులా చెట్లు నాటిన వైనం...**

**జోగులాంబ జిల్లా నుండి ప్రారంభమై 12 రోజుల పాటు హైదరాబాద్‌కు చేరుకున్న సభ్యులు..**



కూకట్ పల్లి మేజర్ న్యూస్, పర్యావరణ పరిరక్షణకై అడవి, నీరు, భూమి పై మొక్కలు నాటి భవిష్యత్ తరాలు కాలుష్యం బారిన పడకుండా ఉండాలని సదుద్దేశంతో వనపర్తి జిల్లాకు చెందిన చీర్ల, కృ ష్ణసాగర్ స్నేక్ సొసైటీ ఆధ్వర్యంలో అల్లంపూర్ జోగులాంబ నుంచి హైదరాబాద్ వరకు 255 కిలోమీటర్లు వరకు కాలినడకన హైదరాబాద్ కు చేరుకొని రోడ్డుకు ఇరువైవులా చెట్లు నాటారు. జూన్ 22వ తేదీన జోగులాంబ జిల్లాలోని అమ్మవారి ఆలయం నుండి చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి వివిధ గ్రామాలు స్కూల్లలో తిరుగుతూ చెట్లు నాటుతూ రోడ్డు మార్గాన ఇరువైవులా గుంతలు తీస్తూ మొక్కలు నాటుతూ విద్యార్థులను ప్రజలను చైతన్య పరుస్తూ బుధవారం హైదరాబాద్ కు చేరుకున్నారు. మొత్తం నాలుగు జిల్లాలయిన గద్వాల, వనపర్తి ,మహబూబ్ నగర్ ,రంగారెడ్డి లను కలువుకొని సాగర్ స్నేక్ సొసైటీ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు చీర్ల కృష్ణసాగర్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలు మంచి వాతావరణం జీవించాలని పర్యావరణ పరిరక్షణ చేపట్టి ఇంటిదగ్గర మొక్కలు నాటుకోవాలని భూమి గాలి నీళ్లను ప్రకృ ఎతిని కాపాడాలని తెలియజేశారు. ప్రతి ఒక్కరికి కూడా మంచి గాలి కావాలనీ మంచి వాతావరణ ఉండాలని కోరుకునే వాళ్లే తప్ప చెట్లు నాటుదాం పర్యావరణాన్ని రక్షిద్దామని ఆలోచన మాత్రం చేయరన్నారు. నిద్ర వ్యవస్థలో ఉన్న యువతను మేలుకొలువుతూ కార్యక్రమాన్ని సాగిస్తున్నాననీ నేను చేపట్టిన ఈ పాదయాత్రకు ఊరూరా వివిధ శాఖల్లోని పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు, విద్యావంతులు, స్వచ్ఛంద సేవా సంస్థలు ఘన స్వాగతం పలుకుతూ నాకు మద్దతుగా చెట్లను నాటి సంఘీభావం తెలియజేశారన్నారు. ఇప్పటివరకు మేము నాటిన మొక్కలు గద్వాల 200 మొక్కలు, వనపర్తి 161, మహబూబ్ నగర్ 100, రంగారెడ్డి 100 స్వచ్ఛందంగా తెచ్చిన మొక్కలు 72 మొత్తం 633 మొక్కలు నాటడం జరిగిందనీ కృష్ణ సాగర్ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని సహకరించిన బంగారు అనిల్ , తిరుమల మహేష్ , మారం బాలేశ్వరయ్య , బాలకృష్ణ, రాష్ట్ర సగర సంఘం నాయకులు ఆర్.బి ఆంజనేయులు సాగర్, మర్క సురేష్, సాయి చంద్ , చీర్ల గోవర్ధన్, జనార్ధన్, మహేశ్వర్ , శివ , వనపర్తి జిల్లా రెడ్ క్రాస్ శాఖ డాక్టర్ మురళీధర్, గోనూరు యాదగిరి, మీషేక్. శ్యామ్ అఖిలభారత అయ్యప్ప దీక్ష జాతీయ అధ్యక్షులు రాదేష్ పాండే గురు, జడ్చర్ల చంద్రయ్య, తోట రెడ్డి, చిట్యాల నరేంద లకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం చేయండి : ఎస్ఎఫ్ఐ



వనస్థలిపురం,మేజర్న్యూస్ః విద్యా రంగ సమస్యలు, నీట్ పరీక్ష అవకతవకలపై భారత విద్యార్థి సమాఖ్య తో పాటు ఇతర విద్యార్థి సంఘాలు ఈనెల 6న తలపెట్టిన విద్యా సంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని భారత విద్యార్థి సమాఖ్య (ఎస్.ఎఫ్.ఐ ) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుండె శివకుమార్, ఎల్బీనగర్ డివిజన్ అధ్యక్షులు కానుగుల ఆరుణ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 25 లక్షల మంది విధ్యార్థులు నీట్ పరీక్ష రాస్తే అవకతవకలు జరిగాయని పేపర్ లీకేజీ 30 లక్షలకు అమ్ముకున్నామని స్వయంగా నేరస్తులు ఒప్పుకున్నా కూడా కేంద్రంలోని బిజెపి సర్కార్ స్పందించపోవడం హేయమైన చర్య అన్నారు. ఈ విషయంపై కేంద్ర ప్రభుత్వం స్పందించి నీట్ పరీక్ష రద్దు చేయాలని జరుగుతున్న బంద్ విజయవంతం కోసం ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు సహకరించి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఎల్బీనగర్ డివిజన్ అధ్యక్షులు కానుగుల అరుణ్, డివిజన్ కమిటి సభ్యులు పవన్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి



సోమాజిగూడ/మేజర్ న్యూస్ :1. పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి అనుమానస్పద స్థితి లో మృాఎతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బేగంపేట , ప్రజా భవన్ దగ్గర ఓ గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద స్థితిలో పడి ఉండటంతో పెట్రోలింగ్ డ్యూటి లో ఉన్న పోలీసు కానిస్టేబుల్ రంజిత్ కుమార్ గుర్తించి దగ్గరకు వెళ్లి చూడగా అతను చనిపోయినట్లుగా గుర్తించారు. దీంతో వెంటనే మృా ఎత దేహాన్ని వైద్య పరీక్షల నిమిత్తం గాంధీకి తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృాఎతి చెందిన వ్యక్తి కి చెందిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తమకు తెలియజేయాలని దర్యాప్తు అధికారి ఎస్.ఐ వెంకట కిషన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మృాఎతుడి వయసు 50 సంవత్సరాల కు దగ్గరగా ఉంటుంది అని,చనిపోయిన వ్యక్తి మాసిన బట్టల తో వున్నాడ నీ తెలిపారు.

# ప్రభుత్వ ఆస్పత్రుల కాంట్రాక్ట్ కార్మికుల శ్రమ దోపిడిని అరికట్టాలి

▶▶ జీవో నెంబర్ 60ని సక్రమంగా అమలు చేయాలి ▶▶ కార్మిక చట్టాలనీ పాటించాలి ▶▶ ఏఐటీయూసీ డిమాండ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ప్రభుత్వాసుపత్రుల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులకు రావలసిన జీతాలు సక్రమంగా చెల్లించకుండా జీవో నెంబర్ 60 నీ టెండర్ షెడ్యూల్లో పెట్టడం, కాంట్రాక్ట్ కార్మిక చట్టాలను సైతం అమలు చేయకుండా కార్మికుల్ని శ్రమదోపిడికి గురి చేయుచున్నారని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ ,ప్రధాన కార్యదర్శి ఎం నరసింహాలు విమర్శించారు. బుధవారం కోఠీ లోని డిఎంఈ కార్యాలయం ముందు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేయుచున్న శానిటేషన్, పేషంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులు భారీ సంఖ్యలో తరలివచ్చి ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా వివిధ కాంట్రాక్టర్ల కింద దాదాపు 20 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, 2022లో టెండర్ పిలిచినటువంటి సందర్భంలో వారికి జీవో నెంబర్ 60 ప్రకారం రూ. 13,600 జీతం రావాల్సి ఉండదని వారు తెలియజేశారు.కానీ ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నటువంటి ఏ ఆసుపత్రిలో కూడా ఈ జీతాలు అమలు కావటం లేదని చెప్పారు. అధికారులు టెండర్ లో జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లిస్తున్నట్లు పొందుపరిచి ,దానిని అమలు చేయకుండా వేరొక సర్క్యులర్ తీసుకురావడం ద్వారా కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని వారు వివరించారు.

ఆ సర్క్యులర్ ప్రకారం కూడా రూ 12 వేల జీతం రావలసి ఉన్నప్పటికీ, అది కూడా వారికి చెల్లించటం లేదని, అన్ని విధాలుగా కాంట్రాక్టు కార్మికుల్ని కాంట్రాక్టర్లు యజమానులు దోచుకుంటున్నారని వారు విమర్శించారు, గాంధీ, ఉస్మానియా ,నీలోఫర్ లాంటి పెద్ద ఆసుపత్రుల్లో పడకలకు సరిపడా కార్మికుల్ని నియమించకుండా తక్కువ మంది కార్మికులతో పని చేయించుకుంటూ పని భారాన్ని పెంచుతున్నారని వారు అన్నారు.

టీవీ విపి ఆసుపత్రుల్లో స్థానిక డిసిహెచ్ఎస్లు కాంట్రాక్టర్లతో మీలాఖత్ అయ్యి కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తూ కనీస వేతనాలు సైతం అమలు చేయకుండా పనిచేయించుకుంటున్నారని అలాంటి వారిపై కమిషనర్ తగిన చర్యలు తీసుకోవాలని వారు కమిషనర్ కు మెమోరండం అందజేయడం జరిగింది.కాంట్రాక్టు లేబర్ చట్టం ప్రకారం నాలుగు పండుగ సెలవులు ,నాలుగు జాతీయ సెలవులు 16 ఆర్జిత సెలవులు మొత్తం 23 సెలవులు ఇవ్వాల్సి ఉన్న వాటిని సైతం ఇవ్వకుండా అన్యాయంగా వ్యవహరిస్తున్నారని వారు తెలియజేశారు.కార్మికులకు 3200 పిఎఫ్ జమ చేయాల్సి ఉండగా కేవలం 1500 మాత్రమే పిఎఫ్ జమ చేస్తూ పీఎఫ్ డబ్బులు సైతం కాంట్రాక్టర్లు తింటున్నారని వారుఅధికారులకు తెలియజేశారు.

సమస్యలు పరిష్కారం కాకుంటే రానున్న రోజుల్లో సమ్మెకు సైతం వెళ్లనున్నట్లు వారి సందర్భంగా హెచ్చరించారు.అనంతరం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్, టీవీ విపి కమిషనర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు,

ఈ కార్యక్రమంలోఏఐటిసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఓమయ్య,ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు తోటా రామాంజనేయులు, తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షురాలు ఎం లక్ష్మీబాయి, ఉప ప్రధాన కార్యదర్శి హసీనా బేగం, రాష్ట్ర కార్యదర్శులు పి సురేష్, ఎస్ కిష్టమ్మ, ఏఐటీసీ నాయకులు సిర్రా దేవేందర్,వినోద,తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాలు నియంత పరిపాలన చేసిన కెసిఆర్

▶▶ మళ్లీ అధికారానికి వచ్చే ప్రసక్తే లేదు ▶▶ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఎక్కడ నెగ్గాలో... ఎక్కడ తగ్గాలో... ఎక్కడ ఒదిగి ఉండాలో తెలిసిన నాయకుడు మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, పీసీసీ ప్రధాన కార్యదర్శి కైలాష్ నేత, స్పోక్స్ పర్సన్ శ్రీకాంత్ యాదవ్, సెక్రటరీ అల్లం భాస్కర్ పాల్గొని మాట్లాడుతూ కెసిఆర్ ఫార్మ్ హౌస్ లో జరిగిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మళ్ళీ అధికారంలోకి వస్తుందని, 15 ఏళ్ళు అధికారంలో ఉంటుందని, కాంగ్రెస్ ఆరు నెలల పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారు అని మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ మళ్ళీ 15 ఏండ్లు అధికారం మాదే అని కేసీఆర్ పగటి కలలు కంటున్నాడని, 15 ఏండ్లు కాదు దేవుడు దిగి వచ్చిన మళ్ళీ కేసీఆర్ అధికారం లోకి రాడని అన్నారు. ఏమి చూసి మళ్ళీ మీకు అధికారం ఇవ్వాలి, నాలుగు కోట్ల మంది ప్రజలు ఆత్మ గౌరవాన్ని తాకట్టు పెట్టారని మీకు అధికారం ఇవ్వాలా, ఏడు లక్షల కోట్లు అప్పులు చేశారని మీకు అధికారం ఇవ్వాలా లేక ఫోన్ ట్యాపింగ్ చేశారని మీకు అధికారం ఇవ్వాలా అని కేసీఆర్ ని ప్రశ్నించారు. పామ్ హౌస్ లో పడుకోని మాట్లాడితే సరిపోదని, కేసీఆర్ తమ ఎమ్మెల్యేలను చేజారి పోకుండా ఉండటానికి ఎత్తు గడ వేస్తున్నాడని అన్నారు. అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించింది, రాష్ట్రాన్ని డ్రగ్స్ రాష్ట్రంగా మార్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని విమర్శించారు. వారంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు ఎవ్వరు మిగలరు అందరూ కాంగ్రెస్ లోకి వస్తారని, తెలంగాణ లో బీఆర్ ఎస్ పార్టీ ది ముగిసిన అధ్యాయమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యం దిశగా ముందుకు వెళుతున్నారని, ఆరు నెలల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిదేనని అన్నారు.

# శాస్త్ర, సాంకేతికతను అందిపుచ్చుకోవాలంటే సైన్స్ పుస్తకాలు చదవాలి





హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల లో " వర్క్ షాప్ ఎక్స్పో-2024 " బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డీన్ ప్రొ. ఎం. కుమార్, కాలేజ్ ఆఫ్ సైన్స్ ఉస్మానియా యూనివర్సిటీ డీన్ ప్రొ. డి కరుణాసాగర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థులు వివిధ రకాలైన ప్రాజెక్టులను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలలో రోబోటిక్ టెక్నాలజీ, సెక్యూరిటీ డిటెక్టర్స్, రీఛార్జిబుల్ మిషన్స్, స్మార్ట్ డస్ట్ బీన్స్, సైబర్ సెక్యూరిటీ మొదలగు నమూనాలు అతిథులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఎం . కుమార్ గారు మాట్లాడుతూ... విద్యార్థులు శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను సాధించాలని, అనేక రకాలైన వస్తు సేవలను ఉత్పత్తి చేయాలని అన్నారు. ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్స్ తదితర రంగాలు ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉన్నాయని తెలియజేశారు. విద్యార్థులు ఆసక్తి కలిగి అనేక రకాలైన సైన్స్ పుస్తకాలను చదవాలని మరియు రీసెర్చ్ ఆర్టికల్ను అధ్యయనం చేయాలని కోరారు. విద్యార్థులు తాము నేర్చుకున్న జ్ఞానం సమాజానికి ఉపయోగపడాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ వర్క్ షాప్ ఎక్స్పో కు మెకానికల్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ కు చెందిన డాక్టర్ కె రాజేష్ కన్వీనర్ గా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కే కృష్ణారావు , మేనేజ్మెంట్ మెంబర్స్ ప్రదీప్ రెడ్డ, రాకేష్ రెడ్డి, కళాశాల డైరెక్టర్ ప్రొ. ఏ వినయ్ బాబు, , ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యప్రసాద్ లంక , డైరెక్టర్స్ డాక్టర్ వి అనురాధ, డాక్టర్ ఏ కనకదుర్గ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్, పెద్ద సంఖ్యలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలకు ఇచ్చిన ఆరు పథకాలు వెంటనే అమలు చేయాలి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైంది.బుధవారం బిజెపి మహిళా మోర్చా భాగ్యనగర్ జిల్లా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో సైదాబాద్ మండల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఐఎస్ సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతా మధుకర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇప్పటికీ ఎనిమిది నెలలు పూర్తయింది. కానీ ఇప్పటివరకు మహిళలకు ఇచ్చిన ఆరు పథకాలను హామీలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని మహిళలను ఎన్నో హామీలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ గద్దె ఎక్కగానే మహిళలను గాలికి వదిలేసారని ఆరోపించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సైదాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

# నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించాలి

▶▶ సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తాం

▶▶ వామపక్ష యువజన,విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సంయుక్త డిమాండ్



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: నిరుద్యోగుల సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుద్ధ ప్రాతిపదికన స్పందించి, పరిష్కరించాలని, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని వామపక్ష యువజన, విద్యార్థి సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ప్రకటించింది.బుధవారం హైదరాబాద్ బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన విద్యార్థి, యువజన సంఘాల నేతలు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగులకు ఇబ్బందులు రాకుండా, ఉద్యోగాలను భర్తీ చేస్తామని స్పష్టంగా హామీ ఇచ్చారు. నేడు రాష్ట్రంలో నిరుద్యోగులు అనేక రకాలుగా సమస్యలతో సతమత మవుతునారని ఆవేదన వ్యక్తంచేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాలను అనుసరిస్తే అదే పరిస్థితి నేడు కాంగ్రెస్ కు కూడా వస్తుందని వారు హెచ్చరించారు. నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలబడాలని, వారి సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేకంగా మీడియా సాక్షిగా పరిష్కరించే హామీని ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ క్రింది డిమాండ్ల సాధనకు ఐక్యకార్యాచరణ సమితి పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు.డీఎస్సీ పరీక్షా గడువును కనీసం 45 రోజులు వాయిదా వేయాలి,టెట్ను నార్మలైజేషన్ చేయాలి, తక్షణమే నిర్దిష్టమైన జాబ్ క్యాలెండర్ ను ప్రకటించాలి,గురుకుల అభ్యర్థులకు సత్వరమే న్యాయం చేయాలి,గ్రూప్1 పోస్టుల 1: 50 పై ప్రభుత్వం పునాలోచించాలి, గ్రూప్స్ పోటీ పరీక్షల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇస్తూ నిరుగ్యోగలకు న్యాయం చేయాలి,ఖాళీలపై ప్రభుత్వం స్పష్టతనివ్వాలని, ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో నేతలు కల్లూరు ధర్మేంద్ర (ఏ.ఐ.వై.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి), కోటా రమేష్, ఆనగంటి వెంకటేష్ (డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి), కె.ఎస్. ప్రదీప్ (పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు) మమత (ఎస్.ఎఫ్.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి), గ్యారా నరేష్ (ఏ ఐ ఎస్ ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి), పెద్దింటి రామకృష్ణ, నామాల ఆజాద్,(పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి) పి. మహేష్ (పీ డీ ఎస్ యూ రాష్ట్ర అధ్యక్షుడు)పి.డి.ఎస్.యు యూనివర్సిటీల జాతీయ కో ఆర్డినేటర్ ఎస్. నాగేశ్వర రావు, పి.డి.ఎస్.యు రాష్ట్రనాయకులు శ్రీనివాస్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు రమేష్, ఏ.ఐ.వై ఎఫ్ నాయకులు అనిల్,వంశీ తదితరులు పాల్గొన్నారు.



కాప్రా,మేజర్ న్యూస్. అమర్ నాథ్ లోని స్ఫటిక శివలింగాన్ని హైదరాబాద్ వాసులు మంగళవారం దర్శనం చేసుకున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాలు చర్లపల్లి,కమలానగర్,జమ్మిగడ్డ, హెచ్ బి కాలనీ, ఘట్కేసర్,ఉప్పుగూడలకు చెందిన సుదర్శన్,రుద్రగోని వెంకటేష్ గౌడ్,ఎస్ ఎం ఆర్ రాజేష్,నర్సింహ,గణేష్,కిరణ్ గౌడ్, లంబ శ్రీనివాస్,విజయ్ రామ్,చంద్రశేఖర్, భాస్కర్ లు దర్శనం చేసుకున్నారు అమర్ నాథ్ లో మంచు లింగాన్ని ఆరవసారి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# జిహెచ్ఎంసి జనరల్ బాడీ సమావేశానికి
# సిద్ధం కావాలి

## అధికారులను ఆదేశించిన కమిషనర్ ఆమ్రపాలి కాట





హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):ఈనెల 6న నిర్వహించనున్న జిహెచ్ఎంసి 9వ సాధారణ సమావేశానికి ఆయా విభాగాల అధికారులు పూర్తి సమగ్ర సమాచారంతో సిద్ధంగా ఉండాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట సంబంధిత అధికారులకు సూచించారు.బుధవారం కమీషనర్ తన చాంబర్ లో జిహెచ్ఎంసి ఆయా విభాగాల అధికారులతో సమావేశం నిర్వహించి, స్టాండింగ్ కమిటీ, కౌన్సిల్ సాధారణ సమావేశం ఎజెండా అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... కౌన్సిల్ సమావేశంలో కొచ్చన్, ఆన్సర్లకు సంబంధించి ఆయా విభాగాల అధికారులు సమగ్ర వివరణ ఇచ్చేలా సిద్ధం కావాలని సూచించారు. పూర్తి సమాచారాన్ని అందించాలని కోరారు. కౌన్సిల్ సమావేశం సాఫీగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా విభాగాలకు సంబంధించిన పలు అంశాలపై ఆమె చర్చించి,పలు సూచనలు చేశారు.ఈ సమావేశం లో ఈ ఎన్ సి జియా ఉద్దీన్, ప్రాజెక్టు సి ఈ దేవానంద్, సి ఈ కోటేశ్వర రావు అడిషనల్ కమిషనర్ కె. శ్రీ వాత్సవ, స్నేహ శబరీష్, శివకుమార్ నాయుడు,నళిని పద్మావతి, గీతా రాధిక, యాదగిరి రావు, సునంద రాణి, సిసిపి రాజేంద్ర ప్రసాద్ నాయక్, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, చీఫ్ ఎంటమాలజీ డా. రాంబాబు, చీఫ్ వెటర్నరి డాక్టర్ అబ్దుల్ వకీల్, శాని టేషన్, లేక్స్, ఇంజనీరింగ్, తదితర విభాగాల ఉన్నతాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సహ ఉద్యోగినిపై రియల్ ఎస్టేట్ సేల్స్ ఎగ్జిక్యూటివ్‌లు లైంగిక దాడి

- ఉప్పల్ పోలీసులను ఆశ్రయించిన యువతి
- కేసు నమోదు మియాపూర్ పోలీసులు



మియాపూర్,మేజర్ న్యూస్ : ప్రభుత్వం మహిళల కోసం ఎన్ని చట్టాలు తీసుకొచ్చినా.. పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నా.. మహిళలపై దారుణాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా జేఎస్ఆర్ సన్ సిటీ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేస్తున్న ఓ యువతిని అదే కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్లుగా పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులు అత్యాచార యత్నం చేసేందుకు ప్రయత్నించిన ఘటన మియాపూర్ పోలీస్స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కడప జిల్లాకు చెందిన ఓ యువతి గత నెలలో నగరానికి వచ్చి ఉప్పల్లో నివాసం ఉంటూ మియాపూర్లోని ఓ రియల్ ఎస్టేట్ కంపెనీలో సేల్స్ డిపార్ట్ మెంట్లో ట్రైనీగా జాయిన్ అయింది.అయితే అదే రియల్ఎస్టేట్ కంపెనీలో సేల్స్ ఎగ్జిక్యూటివ్గా పనిచేస్తున్న సంగారెడ్డి, జనార్దన్ అనే ఇద్దరు వ్యక్తులు సైట్ విజిట్ కోసం అంటూ ఆ యువతిని కారులో ఎక్కించుకుని తీసుకువెళ్లి ఆమెపై హత్యాచారానికి యత్నించారు. అయితే వారి నుండి తప్పించుకున్న ఆ యువతి గతరాత్రి ఉప్పల్ పోలీసులను ఆశ్రయించింది. ఆమె నుండి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ కింద కేసు నమోదు చేసి, అక్కడి నుండి ఆ యువతి కేసును మియాపూర్ కు బదిలీ చేశారు. సీఐ దుర్గ రామలింగ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జూలై4 దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి



కాప్రా,మేజర్ న్యూస్.. దేశంలో విద్యా రంగం పట్ల పరీక్షల నిర్వహణ పట్ల పేపర్ లీకేజీల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ నేడు కెజి టూ పిజి దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్ ను విజయవంతం చేయాలని విద్యార్థి,యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ పిలుపునిచ్చింది. బుధవారం ఈసీఐఎల్ లో బంద్ పోస్టర్ ను విద్యార్థి,యువజన సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ విడుదల చేసింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్య ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ నేత మహేష్ కుమార్ మాట్లాడుతూ నీట్, యూజీసీ నెట్ పరీక్ష పేపర్ల లీకేజీ వలన నష్టపోయి ఆందోళన చెందుతున్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు పూర్తిస్థాయి భరోసా కల్పించడంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు గిరిబాబు, శేఖర్, అరుణ్, కిరణ్, రవి పాల్గొన్నారు.

## మహిళా అభ్యున్నతితోనే సమాజాభివృద్ధి

- మిస్ ఇండియా మానస వారణాసి
- 'జయహెూ వనిత' పేరుతో బీబీజీ అవార్డుల ప్రదానోత్సవం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : మహిళా అభ్యున్నతితోనే సమాజం అభివృాఎద్ధి చెందుతుందని మిస్ ఇండియా మానస వారణాసి తెలిపారు. బిల్డింగ్ బ్లాక్ గ్రూప్ ఆధ్వర్యంలో 'జయహో వనిత' పేరుతో బీబీజీ 449వ టాలెంట్ ఫ్యాక్టరీ అవార్డుల ప్రదానోత్సవం నార్సింగిలోని ఓం కన్వెన్షన్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారన్నారు. ఈ సందర్భంగా విశిష్ట వక్త బాలలతో మాట్లాడుతూ బీబీజీ బంగారు తల్లి ప్రోగ్రామ్ అద్భుతమైనదన్నారు. అంగ వైకల్యంతో బాధపడుతుంటే మా నాన్న చెప్పిన మాటలు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. నీవు నడవలేక పోతున్నానని బాధ పడవద్దు, పది మందిని ముందుకు నడిపించలేకపోతే అది తప్పు అని చెప్పార న్నారు. 2040 నాటికి ఇరవై లక్షల మందిని బంగారు తల్లులుగా మార్చాలని బీబీజీ లక్ష్యం పెట్టుకోవడం అభినందించదగ్గ విషయమన్నారు. 'జయహో వనిత' పేరుతో బీబీజీ టాలెంట్ ఫ్యాక్టరీ అవార్డుల ప్రదానోత్సవం కన్నులపం డువగా జరిగింది. మిస్ ఇండియా మానస వారణాసి చేతుల మీదుగా అవార్డులు అందజేశారు. ఈ ఈవెంట్లో లక్కీ డ్రా ఏర్పాటు చేశారు. ఈ లక్కీ డ్రాలో మహి ళలు బహుమతులు గెలుచుకున్నారు. మహిళా సాధికారత కోసం బంగారుతల్లి ప్రోగ్రామ్కు బీబీజీ ఫౌండేషన్కు బీబీజీ నుంచి పదిహేను లక్షల విరాళాన్ని డీసీపీ సృజన కర్ణం, మిస్ ఇండియా మానస వారణాసి చేతుల మీదుగా ఇచ్చారు.

## బీజేపీ మహిళా మోర్చా ధర్నా

**బీజేపీ మహిళా మోర్చా భాగ్యనగర్ జిల్లా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో సైదాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ విఫలమైందని, ఏడు నెలలు గడుస్తున్నా హామీలను నెరవేర్చకుండా పోరాటం చేస్తోందని బీజేపీ మహిళా మోర్చా భాగ్యనగర్ జిల్లా అధ్యక్షురాలు మంజులారెడ్డి ఆరోపించారు. మహిళా మోర్చా ఆధ్వర్యంలో సైదాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.కాంగ్రెస్ తప్పుడు ప్రచారంతో మహిళలను మోసం చేసిందన్నారు.మహా లక్ష్మి కింద ప్రతి నెల స్త్రీకి. 2500. ఏటా లక్ష రూపాయలు ఇస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సైదాబాద్ కార్పొరేటర్ కొత్త కావు అరుణ రవీందర్ రెడ్డి, ఐఎస్ సడెన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి, మూసారాంబాగ్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి మధుసూధన్ రెడ్డి, రాష్ట్ర మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి రుక్మిణి, జిల్లా ఉపాధ్యక్షురాలు శోభ, కార్యదర్శులు స్వప్న లావణ్య, సురేఖ, సంధ్య, స్మ్మ మమత రమాదేవి వనజ జమున పాల్గొన్నారు.

## ఘనంగా మెకానిక్స్ దినోత్సవం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రపంచ మెకానిక్స్ దినో త్స వాన్ని పురస్కరిం చుకొని కూకట్ పల్లి ద్విచక్ర వాహన మెకానిక్స్ అసోసియేషన్ అధ్య క్షులు వెంకట్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా అవసరాల నిమిత్తం ఉపయోగించే ద్విచక్ర వాహనాలు రిపేరు చేసి వారి జీవనాన్ని కొనసాగించుకోవడం అనేది గొప్ప విషయమని, మెకానిక్ లకు ఎటువంటి సమస్యలు ఉన్న అసోసియేషన్ ను సంప్రదించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# పుట్టుకలోపాలను గుర్తించి, పిల్లలకు చికిత్స అందించాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి









సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ःవాడో పొండి బర్త డిఫెక్ట్స్‌తో పుట్టిన పిల్లల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేసి వారి లోపాలను మెరుగుపరిచేందుకు చికిత్స అందించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదుప్ దురిశెట్టి వైద్యాధికారులను సూచించారు. బుధవారం నిలోఫర్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సందర్శించి, ఆసుపత్రిలోని ఇంటెన్సివ్ కేర్ బ్లాక్,డయాగ్నోస్టిక్ ల్యాబ్,రక్త కేంద్రం, క్వాలిటీ కంట్రోల్ రూమ్,సి.సి.టి.వి.,ఫిజియోథెరపి,పిరియాడికల్ సర్జికల్ వార్డ్,ఆపరేషన్ థియేటర్,కాంప్రహెన్సివ్ ,లాక్టేషన మేనే జ్‌మెంట్ సెంటర్,ఎస్.ఎన్.సి.యు. సెంటర్,నియోనేటాలజీ వార్డులను సందర్శించి,అక్కడ చిన్నారులకు అందిస్తున్న సేవలను డాక్టర్లను అడిగితెలుసుకున్నారు. పేషంట్లతో ముచ్చటించి వారికి అందిస్తున్న సేవలను తెలుగుసుకున్నారు. రిజిస్టర్‌ను పూర్తిగా పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టుక లోపాలతో జన్మించిన పిల్లల ఆరోగ్యంపై దృష్టిని సారించాలని,పుట్టుకతో వచ్చే లోపాలతో పిల్లు జీవితాంతం బాధపడకుండా ఉండేందుకు వారికి సరియైన చికిత్స అందించాలన్నారు. కాన్పు అయినప్పుడే లోపాలతో పుట్టిన పిల్లల సమాచారాన్ని రిజిస్టర్‌తోపాటు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. పిల్లలకు సకాలంలో వైద్య చికిత్స అందించాలన్నారు. నిలోఫర్ ఆసుపత్రిలో జిల్లా కలెక్టర్ ఉదయం 10.30 గంటలనుంచి మధ్యాహ్నం 1.00 గంటలవరకు అన్ని విభాగాలను సందర్శించి, పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఏస్.బి.హెచ్.ఓ.లు,ఆర్.బి.ఎస్.కె. వైద్యులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రసంగిస్తూ రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమంలో పుట్టుకతో వచ్చే లోపాలను,అన్ని ప్రసవ ఆసుపత్రిలో గుర్తించాలని, గుర్తించిన లోపాలను వెను వెంటనే నిలోఫర్ ఆసుపత్రిలోని డిస్ట్రిక్ట్ ఏర్లీ ఇంర్వేన్షన్ సెంటర్‌కు పంపించి,చికిత్స అందించాలన్నారు. అన్ని ప్రభుత్వ,ప్రైవేట్ ఆసుపత్రిలో ప్రసవమవుతున్న చిన్నారులకు పుట్టుకతో వచ్చే లోపాలను గుర్తించి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. టి. ఉషారాణి,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె. వెంకటి,జిల్లా ఇమ్యూనిజైషన్ అధికారి డా. శ్రీకళ,ఆర్.ఎం.ఓ. కె. జ్యోతి, డా. ప్రసాద్, డా. నాగజ్యోతి, డా. రాంరెడ్డి,డా. కళ్యాణి శ్రీనివాస్, డి.గ ంగా ప్రసాద్, ఆర్.బి.ఎస్.కె. వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం

తలకొండపల్లి మేజర్‌న్యూస్ (జులై 03) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రజల కోసమే ప్రభుత్వం పని చేస్తుందని, రైతు బందు పంపిణీలో గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను గుర్తించడానికే రైతు భరోసా ప్రత్యేక ప్రజా అభిప్రాయ సేకరణ ఏర్పాటు చేయడం జరిగిందని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.

## ఉద్యమ స్పూర్తితో మొక్కలు నాటాలి

### టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నివాస్





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జులై 03) : ఉద్యమ స్పూర్తితో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని టిఎస్ ఎస్ఓ రాష్ట్ర అధ్యాక్షులు లక్ష్మి నివాస్ అన్నారు. బుదవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కె.వి రంగారెడ్డితో కలిసి టిఎస్ఎస్ఓ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మినివాస్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మినివాస్ మాట్లాడుతూ సమాజంలో ప్రజలు, యువత, సామాజిక స్పృహను అలవార్చుకొని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలన్నారు. చెట్లు లేకపోతే వాతావరణ కాలుష్యం ఏర్పడుతుందని, కాలుష్యంతో మానవ జీవన ప్రమాణాలు ప్రశ్నార్థకంగా మారుతాయన్నారు. కాలుష్యాన్ని తరిమికొట్టాలంటే ప్రతి ఇంటి ఆవరణలో, వ్యవసాయ పొలాలలో ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాలరాజ్, టిఎస్ఎస్ఓ రాష్ట్ర నాయకులు కర్రే సుదర్శన్, మీసాల మధు, మీసాల మహేష్, సురేష్, వెంకటేష్ , నరేష్ చారి, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

### -ముడిమ్యాల సోసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూలై 3) ःప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని ముడిమ్యాల గ్రామంలో పట్నం మహేందర్‌రెడ్డి ఆసుపత్రి సౌజన్యంతో ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో బిపి. షుగర్ తదితర రోగాలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లితే వేల రూపాయాలు ఖర్చువుతాయని, గ్రామాల్లోకి నిర్వహించే ఉచిత వైద్య శిబిరాల్లో వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలన్నారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించి ప్రతి ఆరు నెలలకోసారి తమ ఆరోగ్య స్థితిగతులపై పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో మండల ఓబిసిసెల్ అధ్యక్షుడు సూర్యపేట శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ పడాల ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి రియాజుద్దిన్, నాయకులు పడాల రాములు, మాధవరెడ్డి, వాజిద్, ఖాజామొయినోద్దిన్, సాయినాథ్, రాజ్‌కుమార్, జి.నర్సింలు, లక్ష్మయ్య, రాంచెంద్రయ్య, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## ఎంఎంటీస్ రైళ్ళ సంఖ్య పెంచాలని కోరిన ఎస్.మల్లారెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా ఇంఛార్జి అధ్యక్షుడు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సికింద్రాబాద్ రైలు నిలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ ని కలిసి సుచిత్ర రైల్వే స్టేషన్ కి సుచిత్ర వైపు రోడ్డు సౌకర్యం కల్పించడంతో పాటు ఎంఎంటీస్ రైళ్ళ సంఖ్య పెంచి నిత్యం వందల సంఖ్యలో ప్రయాణించే ఉద్యోగులకు ఉపయోగపడేలా చేయాలని కోరారు. అలాగే కొంపల్లి అండర్ పాస్ రోడ్డు చాలా సంవత్సరాలుగా నిరూపయోగంగా ఉందని అయోధ్య ఎక్స్ రోడ్డు వద్ద మేడ్చల్ మియాపూర్ రోడ్డుపై రైల్వేగేటు వల్ల నిత్యం ట్రాఫిక్ కి అంతరాయం కలుగుతుందని అయన దృాష్టికి తీసుకెళ్లారు. ఇక్కడ అండర్ పాస్, రోబో నిర్మించాలని కోరారు. దీనిపై స్పందించిన జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ తొందరలో క్షేత్ర స్థాయిలో పర్యటించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి, కో కన్వీనర్ శివాజీ రాజు జిల్లా ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, గరిగే శేఖర్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి సతీష్ సాగర్, చండి శ్రీనివాస్, చక్రధర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బంధుపై నేడు సమీక్ష సమావేశం

కొందుర్గు, మేజర్ న్యూస్ ( జూలై 03) : రైతుబంధుపై నేడు రైతుల సమీక్ష సమావేశ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పిఏసిఏస్ చైర్మన్ దామోదర్‌రెడ్డి నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు.

## బాసర ట్రిబుల్ ఐటిలో సీటు సాధించిన ఇర్వీన్ తాజా మాజీ సర్పంచ్ తనయుడు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 03): మాడ్గుల మండలం ఇర్విన్ తాజా మాజీ సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యాయాదవ్ చిన్న కుమారుడు రాజమోని చరణ్‌తేజ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత యేడాది పదవతరగతి పూర్తిచేసి 9.8 జిపిఏతో మండల టాపర్‌గా నిలిచాడు. చరణ్‌తేజ ఉన్నత విద్యాభ్యాసం కొరకు మీసేవా ద్వారా బాసర ట్రిబుల్ ఐటికి దరకాస్తు చేసుకోగా ఓపెన్ కేటగిరిలో మెరిట్ ప్రాతిపధికన సీటును దక్కించుకున్నట్లు మాజీ సర్పంచ్ పుష్పలతజంగయ్యాయాదవ్ తెలిపారు. ఈ మేరకు బాసర ట్రిబుల్ ఐటిలో సీటు సాధించిన చరణ్‌తేజను బుధవారం మాజీ సర్పంచ్ దంపతులైన రాజమోని పుష్పలత జంగయ్యాయాదవ్‌లతో పాటు తాజా మాజీ వార్డుసభ్యులు కొప్పుల శివరాజ్‌గౌడ్, ఈసం తుప్పలయ్యగౌడ్‌లతో పాటు బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్థులు అభినంధనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ పుష్పలత జంగయ్యాయాదవ్ మాట్లాడుతూ తమ కుమారుడు బాసర ట్రిబుల్ ఐటిలో సీటు దక్కించుకోవడం ఆనందంగా వుందని, చరణ్‌తేజ ఉన్నతికి కారణమైన ఇర్విన్ జడ్‌పిహెచ్ఎస్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు చెప్పారు.

## విద్యుత్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ★విద్యుత్ శాఖ అధికారులను కలిసిన రామిడి రామ్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 03): విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తుర్కయంజాల ఏ డి ఈ నీ కలిసి బడంగ్పేట్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి వినతి పత్రాన్ని సమర్పించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు విద్యుత్ సమస్యలపై తుర్కయంజాల్ ఏ డి ఈ ని ఆయన కార్యాలయంలో కలిసి తక్కువ వోల్టేజి కారణంగా ట్రాన్స్ఫార్మర్ డిప్ అవుతున్నాయని, కొత్త ట్రాన్స్ఫార్మర్ ఆమోదం లేన్ మధ్యలో ఉన్న ప్రస్తుత ట్రాన్స్ఫార్మర్ లేదా కొత్తది అమర్తడం చేయాలని కోరారు.